ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం। 15। జూలై। 2025 పేజీలు 4



## వీధి కుక్కల దాడిలో ముగ్గురికి తీవ్రగాయాలు

2



# ముఖం చాటిన వానలు

**అన్నదాతల్లో ఆందోళన**

వరి నారు వేసి నెల గడుస్తున్నా వైనం

జూలైలో మండుతున్న ఎండలు ఎండుతున్న పంటలు..

ఎల్లారెడ్డి జూలై 14 (ప్రజా జ్యోతి )

వానాకాలం ప్రారంభమై 45 రోజులు దాటిపోతున్నా ఆశించిన వర్షాలు కురియకపోవడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. మొదట మే నెలలో వారం రోజుల పాటు కురిసిన వర్షాలతో రైతులు దుక్కులు దున్ని విత్తనాలు నాటారు. జూన్ జూలై మాసంలో కురవాల్సిన సాధన వర్షపాతం కూడా నమోదు కాని కారణంగా రైతన్నకు దిక్కుతోచని పరిస్థితి దాపురించింది. కొంతమంది రైతులు బోరు బావుల కింద వరి నాట్లు వేసుకున్నారు. మొదట్లో బాగానే ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటడంతో నాట్లు వేసి చాలాచోట్ల బోర్ల నుంచి నీళ్లు రాకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి. వరుణ దేవా కరుణించవా అంటూ ఆశగా చూడాల్సి వస్తుంది.

## ముదిరిన నారు

జూన్ రెండో వారంలో నార్లు వేసుకున్నారు. నెల దాటగా ఇవి ముదిరిపోతున్నాయి. కొందరు రైతులు పొలాల్లో నత్రజని భాస్వరం పెంపు కోసం రైతులు జీలుగా వంటి విత్తనాలు చల్లుకోగా ముదిరిపూత దశకు వచ్చే పరిస్థితి నెలకొంది. జూన్ మాసంలో కనీసం నమోదు కావలసిన వర్షం నమోదు కాకపోవడంతో, లోటు వర్షపాతం వల్ల బోర్లు బావుల్లోకి నీరు రాకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్ధకంగా ఎండలు

జూలై మూడో వారంలోని ఎండలు దంచి కొడుతున్నాయి. బోర్లలో కొద్దిపాటి నీళ్ళు ఉన్న రైతులు తమ పొలాలను ముందుకు సాగే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఎండ వల్ల నీళ్లు పొలాలలో ఎక్కువసేపు ఉండడం లేదని పలు రైతులు చెబుతున్నారు.

## సాగు చేసే పరిస్థితి కనిపించడం లేదు

**రైతు భూమయ్య అడవిలింగల్**



వరద కాలువను నమ్ముకొని కొద్దిపాటి పొలాల్లో వరి సాగు చేసుకున్నాను. సీజన్ దాటి పోతున్నందువల్ల పంటలు సాగు చేసే పరిస్థితి కనిపించడం లేదు. కనీసం పోసిన నారుకు నీళ్లు ఏర్పాటు చేయలేని పరిస్థితి.



## సన్మానం

**నాగిరెడ్డిపేట్,జులై14(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి ఆర్డివోగా పార్థసింహ రెడ్డి,సీఐ గా రాజారెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో సోమవారం నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు.వారి వెంట బిఆర్ఎస్ నాయకుడు వంశీ గౌడ్ ఉన్నారు.



## నూతన బంజారా సంఘ కార్యవర్గం ఎన్నిక

**రాజంపేట జూలై 14 (ప్రజా జ్యోతి)** రాజంపేట తాడ్వాయి మండలాల బంజారా సంఘానికి నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్ నాయక్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతీసింగ్, పెంట్యా నాయక్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. రాజంపేట మండల అధ్యక్షునిగా గణేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా సభావత్ పండరి నాయక్ గారిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ నాయక్ మాట్లాడుతూ %-% మన బంజారా జాతి యొక్క గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవాలి. మన జాతి ప్రజలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే, ధైర్యంగా ముందుండి పోరాటం చేయాలి. మన తాండాల్లో జరిగే ప్రతి పండుగను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి చైతన్యం కల్పించాలి," అని పిలుపునిచ్చారు. ప్రకృతిని విశ్వసించి, ప్రకృతిని పూజించే గొప్ప జాతి మనదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, చందర్ నాయక్, సదర్ నాయక్, లస్కర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి



**ఎల్లారెడ్డి జూలై - 14(ప్రజా జ్యోతి)** మండలంలోని సబ్దల్ పూర్ గ్రామానికి చెందిన యువకుడు బయ్యని నవీన్ (28) విద్యుత్ ఘాతానికి గురై అకాల మరణం చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఆర్థిక పరిస్థితులు బాగా లేక కుటుంబానికి భారం కాకూడదనే తలంపుతో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో మిషన్ భగీరథలో పనిచేస్తూ జీవన పోరాటం చేస్తున్నాడు. అయితే ప్రతిరోజు లాగే పనిలో ఉన్న సమయంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడనీ స్థానికులు తెలిపారు. ఈ విషాద వార్త విని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామమంతా విషాదఛాయలతో నిండిపోయింది. యువకుడి అకాల మరణం గ్రామస్తులను దిగ్భ్రాంతికి గురిచేసింది. నవీన్ స్వభావం శాంతం, మితభాష, కుటుంబ బాధ్యతల పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తిగా స్థానికులందరికీ సుపరిచితం, ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి న్యాయం మరియు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక

# అనుమతులు ఇవ్వాలి

**అధికారులను ఆదేశించిన ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్**



**దోమకొండ జూలై 14.(ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరకు అనుమతులు ఇవ్వాలని ఆటంకాలు కల్పించవద్దని దోమకొండ మండల అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాలు జారీ చేసినట్లు దోమకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక అనుమతులు ఇవ్వడం లేదని ఇసుక సరఫర లేక ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతుందనీ, లబ్ధిదారులు అవస్తలు పడుతున్నారని షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లినట్టు .ఇసుక సరఫర లేక ఇండ్ల నిర్మాణాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని మాజీ మంత్రి షబ్బీర్ కి విన్న వించారు. ఇసుక అందుబాటులో లేక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి మందగించిందదాంతో వెంటనే షబ్బీర్ అలీ తీసుకెళ్లగా దోమకొండ ఎంపిడిఓ ప్రవీణ్ ,ఎమ్మార్వో ఇతర అధికారులకు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చూడాలని అనుమతులు ఇవ్వాలని ఆదేశించారను పేర్కొన్నారు. పేదల ఇల్ల నిర్మాణాలు ఆగిపోతున్నాయని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామ్ మధు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సలహాదారు షబ్బీర్ అలీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, మాజీ సి డి సి చైర్మన్ ఐరేని నరసయ్య, విండో చైర్మన్ నాగరాజ్ రెడ్డి, రావులపల్లి నర్సారెడ్డి,అబ్రబోయిన రాజేందర్, అబ్రబోయిన రాజు, కొండ అంజయ్య, కొండ రాములు, అబ్రబోయిన రాజయ్య, నేతుల మల్లేశం యాదవ్, బొరేటి రాజు దోమకొండ గ్రామస్తులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల దాడిలో ముగ్గురికి తీవ్రగాయాలు

**నాగిరెడ్డిపేట్,జులై14(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో సోమవారం ఉదయం వీధి కుక్కలు ముగ్గురిపై పై దాడి చేసి బీభత్సం సృష్టించాయి.వివరాలోకి వెళితే తాండూర్ గ్రామానికి చెందిన దివిటి భాను,భూమా రాంచంధర్ గౌడ్,సాజిదా బేగంలకు గ్రామంలో దాడి చేయగా ముగ్గురు తీవ్ర గాయాలయ్యారు.దింతో కుక్కల దాడిలో గాయపడిన వారిని ప్రథమ చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి యాంటీ రేబిస్ వాక్సిన్ వేసి వైద్య సేవలు అందించారు.
తాండూరులోని ఈ కుక్కల బెడదతో ప్రజలు బిక్కు బిక్కు మంటూ భయాందోళనకు గురవుతున్నారు.గ్రామంలో ప్రతి విధీలో గుంపులు గుంపులుగా కుక్కలు ఉంటున్నాయి.రోడ్డు మీద వెళ్తు ఉంటే కుక్కలు వెంట పడడం,ద్విచక్రవాహనాల వెంట పడడంతో వాహనాల మీద నుంచి కింద పడడం జరుగుతుంది.తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జంకుతున్న పరిస్థితి నెలకొందని సంబధిత అధికారులు,పంచాయతి కార్యదర్శి,ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోని కుక్కల సమస్యను పరిష్కారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## కలెక్టర్ కు కలిసిన ఎల్లారెడ్డి ఆర్డీవో

**కామారెడ్డి ప్రతినిధి జూలై 14. ప్రజాజ్యోతి** ఎల్లారెడ్డి నూతన ఆర్డిఓ బాధ్యతలు స్వీకరించిన పార్థసింహరెడ్డి సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా పూల మొక్కను ఇచ్చి కలిసినారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పై ఫోకస్ పెట్టాలని వాటితోపాటు ఇతరత్రా రెవెన్యూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సక్రమంగా చేయాలని సూచించారు.

## డ్రైనేజీ పుడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-ఎంపీడీఓకు వినతి**

**నాగిరెడ్డిపేట్,జులై14(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని 6వ వార్డులో డ్రైనేజీ కాలువ కొందరు మూసివేయడం పట్ల సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారీకు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా 6వ వార్డులో మాంసం దుకాణాల సమీపం నుండి 2002 సంవత్సరం లో కొత్తగా మురికి కాలువ నిర్మించారు.ఈ కాలువపై కాలానికి చెందిన సలీం పాషా,వసీం లు పూర్తిగా మొరం మట్టి వేసి డ్రైనేజీని మూసివేశారు.దీంతో మురికి నీరు సక్రమంగా వెళ్లక తిరిగి వెనక్కి వచ్చి దుర్వాసన వెదజల్లుతుందని,అంతే గాక మురికి కాలువ పై మెట్లు నిర్మించారని ఫిర్యాదులో ఆరోపించారు.అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు.



## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



కామారెడ్డి ప్రతినిధి జూలై 14. ప్రజాజ్యోతి కామారెడ్డి సర్కిల్ చిన్న మల్లారెడ్డి గ్రామంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ చెడిపోయిందని తెలియజేయగానే కొత్త ట్రాన్స్ఫార్మర్ ను అమర్చామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ ప్రమాణాల అనుగుణంగా 48 గంటల్లో ఏర్పాటు చేశామని తెలిపారు . ఫిర్యాదు అందిన వెంటనే స్పందిస్తున్నామని ఎక్కడ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయిన వెంటనే మా దృష్టికి తీసుకువస్తే వెంటనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు పట్టణాలలో 24 గంటలు రూరల్ ప్రాంతాలలో 48 గంటల్లో నే అందిస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు . రైతులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, ఒక వేళా ఎటువంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రీ నంబర్ 1912 కి సంప్రదించాలని చెప్పారు .

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

**డిఎల్పీవో సురేందర్**

**నాగిరెడ్డిపేట్,జులై14(ప్రజాజ్యోతి):** వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు వ్యాధులు బారిన పడకుండా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి,డిఎల్పీవో సురేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిల్పీవో మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి



వసతి.క్లోరినేషన్, డ్రైనేజీలు క్లినింగ్ చేయడం,వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం,బ్లీచింగ్ పౌడర్ కలపడం, డ్రైనేజీలు వద్ద పౌడర్ చల్లడం, తదితర అంశాలపై సమీక్షించారు.అనంతరం ఆయన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిబంధనల ప్రకారం ఉండాలని సూచించారు. అందుకు పంచాయతి కార్యదర్శులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం

**తహసిల్దార్, నడిమెట్ల సత్యనారాయణ,**



**ఆర్మూర్ జులై 14 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్, మండలం పరిధిలో ఇప్పటివరకు 6300 వరకు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయని ఇందులో నుండి సుమారుగా 4700, వరకు ఆమోదం కొరకు డిఎస్ఓ కు పంపించడం జరిగింది అర్హత లేని 322, రేషన్ కార్డ్ దరఖాస్తులను రిజక్ట్ చేయడం జరిగింది ఇంకా900 దరఖాస్తులు ప్రాసెస్ చేయాల్సి ఉంది వాటిని కూడా రెండు మూడు రోజులలో పరిశీలించి డీఎస్ఓ కు పంపడం జరుగుతుంది రేషన్ కార్డు ఉండి కుటుంబ సభ్యులు మిస్ అయితే మెంబర్అడిషన్ క్రింద 7106 మందిని వారి వారి రేషన్ కార్డులో పొందుపరచడం జరిగింది మండలంలో ప్రతి ఒక్క అర్హుడుకి రేషన్ కార్డు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ప్రజలంతా కూడా రేషన్ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన పనిలేదు ఎవరైనా డబ్బులు అడిగినట్లు జరిగితే మా దృష్టికి తీసుకురావాలని ఎవరైనా అక్రమవాసుల్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్మూర్ తహసిల్దార్ తెలిపారు.

## అక్రమంగా ఇసుక నిల్వల సీజ్

**రెంజల్, జులై 14(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గోదావరి నది పరివాహ ప్రాంతంలో గల మొగలి పురలో భారీ ఇసుక నిల్వలను స్థానిక తహసిల్దార్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు కందకుర్తి గ్రామంలోని గోదావరి నది పరివాహక ప్రాంతంలో గల భారీ ఇసుక నిల్వలను సీజ్ చేయడం జరిగిందన్నారు. సీజ్ చేసిన ఇసుక నిల్వలను ఇందిరమ్మ ఇండ్లకు, ప్రభుత్వ పనులకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సిఐ విజయ్ బాబు,ఎస్ఐ చంద్రమోహన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రేపటి స్నాతకోత్సవాన్ని విజయవంతం చేయండి

**వైస్- చాన్సలర్ ప్రొఫెసర్.టి. యాదగిరిరావు**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 14. ప్రజాజ్యోతి** తెలంగాణ విశ్వవిద్యాలయంలో జులై 16 న ప్రతిష్టాత్మకంగా జరిగే రెండవ స్నాకోత్సవాన్ని విజయవంతం చేయాలని వైస్ -ఛాన్సర్ ఆచార్య టి యాదగిరిరావు తెలిపారు. రెండవ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలో కామర్స్ సెమినార్ హాల్లో వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి, కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్ కుమార్ ల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ యాదగిరిరావు మాట్లాడుతూ. 2006లో 6 విభాగాలతో ప్రారంభమైన తెలంగాణ విశ్వవిద్యాలయం నేడు 24 విభాగాలలో 31 కోర్సులకు విస్తరించిందన్నారు. నేడు తెలంగాణ విశ్వవిద్యాలయానికి భిక్కనూరు పీజీ సెంటర్ , సారంగపూర్ లో ఎడ్యుకేషన్ కళాశాల తో పాటు జిల్లా వ్యాప్తంగా 109 అనుబంధ కళాశాలలు ఉన్నాయన్నారు. ఈ స్నాతకోత్సవంలో 2014 నుండి 2023 వరకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 15,557 మంది విద్యార్థులు లోగ్రాడ్యుయేషన్ లో 60,660 మంది విద్యార్థులు బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో 10,079 మంది విద్యార్థులు తమ డిగ్రీలు పూర్తి చేసినారన్నారు. ఈ స్నాతకోత్సవంలో 16 మంది దాతల సహకారంతో 16 విభాగాల నుండి మొదటి ర్యాంకు పొందిన 130 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు జూన్ 30, 2025 వరకు ఏడు విభాగాలలో పరిశోధనలు పూర్తి చేసుకున్న సుమారు 156 మంది పరిశోధకులకు పీహెచ్డీ పట్టాలు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీది నుండి ఇవ్వనున్నారని వైస్ ఛాన్సర్ తెలిపారు.

ఈ స్నాతకోత్సవానికి ఐ ఐ సి టి మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరు కారున్నారన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో రిసెప్షన్ కమిటీ, డయాస్ కమిటీ, సీటింగ్ ఏర్పాటు కమిటీ, సెనేట్ కమిటీ, ప్రింటింగ్ కమిటీ, హాస్పిటాలిటి కమిటీ, ఎంట్రీ అండ్ రెగ్యులేషన్ కమిటీ, ప్రెస్ సెండ్ మీడియా కమిటీ, ట్రాన్స్పోర్టేషన్ కమిటీ, డిస్ట్రిబ్యూషన్ కమిటీ, డిసిప్లిన్ కమిటీ, గోల్డ్ మెడల్స్ నిర్వహణ కమిటీ, క్యాంపస్ రిజర్వేషన్ కమిటీ కన్వీనర్లు ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ ఆంజనేయులు, ప్రొఫెసర్ కె రవీందర్ రెడ్డి,ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లు పాల్గొన్నారు

## ప్రజావాణికి 94 ఫిర్యాదులు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 14:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు మెప్మా పీ.డీ రాజేందర్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై

# దాడి హేయం

**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి** ఇందల్వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూర్ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ బీసీ ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్న పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రోత్బలముతో అగ్రకుల దురంకారంతో ఈ దాడిని ప్రోత్సహించడం జరిగిందని తీన్మార్ మల్లన్న పై కాదు ఇది బీసీసమాజం పైజరిగిన దాడి అని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ మాట్లాడుతు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం నుండి 22 శాతానికి తగ్గించిన ఘనత గత బీఆర్ఎస్ పార్టీదని బీసీల గురించి మాట్లాడే అర్హత కల్వకుంట్ల కుటుంబానికి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అనే పేరుతో కల్వకుంట్ల కవిత అగ్రకుల దురంకారంతో తెలంగాణలో ఈ బీసీ దుకాణం ప్రారంభమైందని కేసీఆర్ ఆడుతున్న నాటకంలో బీసీలను పావులుగా వాడుకుంటున్నారని నిజంగా బీసీల మీద ప్రేమ ఉంటే మీ తండ్రిగారు మీ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తీసేసి ఒక బీసీని వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రకటించమని డిమాండ్ చేయాలని అదేవిధంగా దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి బీసీగా ప్రకటించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుగా ఒక బీసీ మహిళను ప్రకటించి దమ్ముంటే అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ గా ఒక దళిత నాయకుని ప్రకటించాలని మోత్కూరి నవీన్ గౌడ్ డిమాండ్ చేశారు తెలంగాణ మొత్తం మీద కెసిఆర్ ఒక దుకాణం కేటీఆర్ ఒక దుకాణం హరీష్ రావు ఒక దుకాణం కల్వకుంట్ల కవిత ఒక దుకాణం మీ కుటుంబంలో మీరే నాలుగు దుకాణాలు ఓపెన్ చేసి మరోసారి బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ఈ కుట్రలు బీసీలు గమనించి తగిన గుణపాఠం చెప్పాలని తీన్మార్ మల్లన్న పై చేసిన దాడిని కవిత వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే బీసీ సమాజం మీ వెంటాడుతుందని బీసీ కుల సంఘాలు ఏకమై మీకు బుద్ధి చెప్పేరోజు వస్తుందని తెలంగాణలో మీ దుకాణాలు త్వరలో మూతపడే విధంగా బీసీలు ఉద్యమిస్తారని మీ కుటుంబ సభ్యులు బీసీల గురించి ఎస్సీలు గురించి ఎస్టీల గురించి మాట్లాడే హక్కు లేదని మోత్కూరి నవీన్ గౌడ్ అన్నారు బీసీలు రాజకీయంగా చైతన్యం అవుతుంటే ఓర్వలేని తనంతో దాడులు చేయటం ఏంటని మోత్కూరి నవీన్ గౌడ్ ప్రశ్నించారు.





## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

ఏర్గట్ల జూలై 14:(ప్రజాజ్యోతి) మండలంలోని బట్టా పూర్ గ్రామానికి చెందిన గోజాల సుకన్య కు మంజూరైనా రూ. 19 వేల రూపాయాల విలువ గల ముఖ్య మంత్రి సహాయానిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ కరీం స్థానిక పార్టీ నాయకులతో కలిసీ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు అందకున్న లబ్ది దారు నియోజకవర్గం ఇంచార్జి సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నందు నాయక్, పార్టీ నాయకులు యోగేందర్, చుల్క ప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.



## పల్లె దవాఖాన భవనం నిర్మాణానికి స్థలం కేటాయింపు

**ఏర్గట్ల జూలై 14:(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో పల్లె దవాఖానా భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి, స్థలానికి సంభందించిన పత్రాలను స్థానికి వైద్య సిబ్బందికి ఆనందజేసినట్లు స్థానిక గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామం లో పల్లె దవాఖానా భవనం లేక వైద్య సిబ్బందికి, గ్రామస్థులకు ఇబ్బంది ఎదురావ్వాడంతో పల్లె భవనం నిర్మాణానికి స్థలం కేటాయించి నట్లు అయన తెలిపారు. వైద్య సిబ్బంది గ్రామ భివృద్ధి కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక గ్రామభివృద్ధి కమిటి కొశధికారి జూంగల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఏట్టెం అరుణ్ యాదవ్, సభ్యులు ముస్కు మోహన్, కొలిప్యాక రాజేందర్, ఇరపట్నమ్ నర్సయ్య, నరేష్, అశోక్, అభి, అన్వార్, ఊసన్న, వైద్య సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి

**బోధన్ జూలై 14(ప్రజాజ్యోతి)** ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై వెంటనే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎడపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.తక్షణమే అతనిని ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఎన్నికలలో గెలిచి చూపించాలని అన్నారు.డిపాజిట్లు కూడా దక్కని నీకు కవితక్క పై అనుచిత వ్యాఖ్యలు చేసే అర్హత లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కొందెంగల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్,నాయకులు రవీందర్ గౌడ్, తాడేం కృష్ణ, ఆకుల సురేష్, గోవుర్ భూపతి, బాబా, కత్తుల రాజశేఖర్, శ్రీనివాస్, అల్తాఫ్ తదితరులు ఉన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 14:** మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంబురాలను సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. బోర్గం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, లోన్ బీమా, బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆర్ధిక తోడ్పాటుతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా సాధించిన ఆర్ధిక ప్రగతి గురించి ఆయా సంఘాల మహిళా సభ్యులు వివరిస్తూ, తోటి సభ్యులలో స్ఫూర్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ చేపట్టిన వెనువెంటనే ఉచిత ప్రయాణాన్ని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు. మహిళల ఉచిత ప్రయాణ చార్జీలను ప్రభుత్వమే భరిస్తోందని, 18 నెలల కాలంలోనే ఆర్టీసీకి రూ. 6500 కోట్లు చెల్లించిందని అన్నారు. మహిళా సాధికారతను కేవలం నినాదానికే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేసి చూపుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేస్తూ ఇందిరమ్మ ఇళ్ళను వారి పేరిట మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. స్వశక్తితో మహిళలు సాధికారత దిశగా పయనించేలా సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, మహిళా శక్తి బజార్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో బడులలో మౌలిక సదుపాయాల కల్పన పనులు, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి అనేక అంశాలలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తూ వారి ఆర్థిక పురోగతికి బాటలు వేస్తోందని అన్నారు. ఏటా రూ. 25 వేల కోట్ల చొప్పున నాలుగేళ్లలో మహిళల సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. కేవలం ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా రాజకీయ రంగంలో కూడా సరైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మహిళా సంఘాలకు సూచించారు.

కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో పంపిణీ చేస్తోందని అన్నారు. జిల్లాలోని 20,547 మహిళా సంఘాలకు రూ. 21.69 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని 5781 మహిళా సంఘాలకు రూ. 5.91 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాద బీమా, బీమా లోన్, బ్యాంకు లింకేజీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ వివరించారు. ప్రమాద బీమా అమలు వల్ల బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం వర్తించడంతో పాటు మహిళా సంఘం యధావిధిగా కొనసాగేందుకు బీమా దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, సొసైటీల చైర్మన్లు, జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం

**రెంజల్, జులై 14(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని నీలా గ్రామం లో గల ఉన్నత పాఠశాలలో సోమవారం రెంజల్ మండల పరిధిలోని ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు పిఆర్టి యు జిల్లా మాజీ అధ్యక్షులు ఇల్తెపు శంకర్ పిఆర్టియు నూతన సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్తెపు శంకర్ మాట్లాడుతూ పిఆర్టియు సభ్యత్వము ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకునే విధంగా తోడ్పడుతుందని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కార్యచరణతో సుముఖంగా ఉందని తెలిపారు. పెండింగ్ బిల్స్, ప్రమోషన్ షెడ్యూల్ రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల పి ఆర్ టి యు అధ్యక్షులు టి. సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సాయిబాబా, నాందేవ్, శంకర్, సునీల్, శ్రీరామ్ నాయక్, మండల అయూబ్ అసోసియేట్ అధ్యక్షులు తాహెర్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అపర్ణ, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## మండల అధ్యక్షుడిగా భార్గవ



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి** ఇందల్వాయి మండలంలోని గన్నారం ఉన్నత పాఠశాల లో %ూ=ుఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్గం దామోదర్ రెడ్డి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి , ఉపాధ్యాయులకు త్వరలో ప్రమోషన్ లు పెండింగ్ బిల్లు లు ఇప్పించే బాధ్యత రాష్ట్ర సంఘం తీసుకుంటుందనీ అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే కు సంబంధించిన రెమ్యునరేషన్ ను కూడా ఉపాధ్యాయులకు ఇప్పిస్తామన్నారు.డియస్సి2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ , జి.ఓ.11 12 లను సవరింపజేసి బిఎడ్ ఉపాధ్యాయులకూ కూడా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు , సిపియస్ రద్దు నకు కృషి చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీ పి.మోహన్ రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ జి.కిషన్ గారు , ప్రధానోపాధ్యాయులు గాయత్రీ ,లక్షణ్ పటేల్ , అశోక్, బోగ లక్షణ్ , సాయికృష్ణ,జయానంద్ రావు,రాజేశ్వరరావు, కర్లంరాజు,విజయ్ కుమార్ ,రూప ఇంకా వివిధ మండలాల బాధ్యులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారని %ూ=ుఖ% మండల అధ్యక్షులు కె.భార్గవ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గార్లు తెలియజేశారు.